రైతు భరోసా ఎగవేతపై
నేడు బీఆర్ఎస్ ఆందోళన

మేడ్చల్, అక్టోబరు 19: కాంగ్రెస్ ప్రభుత్వ రైతు భరోసా ఎగవేతకు నిరసనగా మేడ్చల్ పట్టణంలో ఆదివారం ఉదయం ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్ తెలిపారు. మేడ్చల్ పట్టణంలో 44వ జాతీయ రహదారి పక్కన ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం జరుగుతుందన్నారు. మాజీ మంత్రి,ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీశంభీపూర్ రాజు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీ సభ్యులు, నాయకులు తరలివచ్చి, విజయవంతం చేయాలని కోరారు.

వివాహ ఆహ్వాన పత్రిక అందజేత

మల్కాజిగిరి, అక్టోబర్ 19: మల్కాజిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మమతరెడ్డిల ఏకైక కూతురు మర్రి శ్రేయారెడ్డి, ఆదిత్యల వివాహం ఈనెల 27న జరుగనుంది. శనివారం ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డివిజన్‌లో కార్పొరేటర్ పర్యటన

నాచారం డివిజన్‌లో సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ శాంతి,అధికారులు

రామంతాపూర్,అక్టోబర్ 19: నాచారం డివిజన్‌లోని పలు సమస్యల పరిష్కారం కోసం శనివారం ఈఈ నాగేందర్‌తో కలిసి కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ పర్యటించారు.అంబేద్కర్ విగ్రహం వద్ద భవానీనగర్ ప్రధాన రోడ్డులో పాత బ్రిడ్జీ స్థానంలో రూ.94 లక్షలతో నూతన బ్రిడ్జీ పనులు ప్రారంభించాలన్నారు.అంబేద్కర్ పోచమ్మ గుడి వద్ద రూ.54లక్షలతో నూతన బ్రిడ్జీ పనులు సైతం ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ రూప, ఏఈ స్రవంతి,బీఆర్ఎస్ నాయకులు విట్టల్ యాదవ్, రామకృష్ణ, కట్టబుచ్చన్నగౌడ్, సుగుణాకర్‌రావు, నర్సింగ్‌రావు,సుధాకర్,హరిప్రసాద్,వర్క్ఇన్స్‌పేక్టర్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తాం

మధురానగర్ పార్కులో ఓపెన్ జిమ్ కోసం స్థలాన్ని పరిశీలిస్తున్న కార్పొరేటర్ చేతన

రామంతాపూర్,అక్టోబర్ 19: హబ్సిగూడ డివిజన్‌లోని మధురానగర్, వెంకట్‌రెడ్డినగర్ తదితర ప్రాంతాల్లో శనివారం కార్పొరేటర్ కక్కిరేని చేతన హరీశ్ పర్యటించారు. మధురానగర్ పార్కులో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు.అదే విధంగా వెంకట్‌రెడ్డినగర్‌లో వీధినంబర్ 8,9లలో కొత్త రోడ్డు వేయాలని అధికారులను ఆదేశించారు. డివిజన్‌లోని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ నాగమణి,ఏఈ సాయికిరణ్ స్థానికులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాం

భగత్‌సింగ్‌నగర్‌లో డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ శ్రవణ్

మల్కాజిగిరి, అక్టోబర్ 19: డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ అన్నారు. శనివారం భగత్‌సింగ్ నగర్‌లో రూ.46లక్షలతో డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణపనులకు కార్పొరేటర్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సంతోష్, శ్రీదేవి, వినోద్, సాయిగౌడ్, విమలమ్మ, స్వరూప, మురళీగౌడ్, రవి తదితరులు పాల్గొన్నారు.

మురుగు నీటి సమస్య పరిష్కారానికి కృషి

శ్రీనగర్‌కాలనీ చౌరస్తాలో డ్రైనేజీని పరిశీలిస్తున్న కాంగ్రెస్ నేత పరమేశ్వర్‌రెడ్డి

రామంతాపూర్,అక్టోబర్ 19 : ఉప్పల్‌లో మురుగు నీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నామని మందమూల పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం చిలుకానగర్ వెళ్లే దారిలో శ్రీనగర్‌కాలనీ చౌరస్తాలో పొంగుతున డ్రైనేజీ సమస్య తీరనుందన్నారు. అధికారులతో కలిసి పర్యటించి డ్రైనేజీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈఈ హరిలాల్,ట్రాఫిక్ సీఐ లక్ష్మీదేవి,కురుమ సంఘం అధ్యక్షులు ఐలయ్య, యాదయ్య, రామ్‌రెడ్డి, సల్లప్రభాకర్‌రెడ్డి, రాజు,నాగరాజు, సుధీర్, వంజరి ప్రవీణ్,వేణుగోపాల్‌రెడ్డి,చంద్రం ,శ్రీనివాస్,హరిబాబు పాల్గొన్నారు.

నవంబర్ 24 నుంచి మాస్టర్స్ అథ్లెట్ జిల్లాస్థాయి సెలక్షన్

కొండాపూర్, అక్టోబర్ 19: చందానగర్‌లోని పీజేఆర్ స్టేడియంలో నవంబర్ 24 నుంచి మాస్టర్స్ అథ్లెటిక్ జిల్లా స్థాయి సెలక్షన్లను నిర్వహించనున్నట్లు మాస్టర్స్ అథ్లెట్స్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొండ విజయ్ కుమార్ తెలిపారు. శనివారం నిర్వహించిన మాస్టర్స్ అసోసియేషన్ సమావేశంలో ఆయన పాల్గొని వివరాలను వెల్లడించారు.

ఉత్తమ ప్రతిభతో గెలుపునకు బాటలు వేయాలి

శామీర్‌పేట మినీ స్టేడియంలో 68వ ఎస్‌జీఎఫ్ జిల్లా స్థాయి ఖోఖో టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న జోనల్ కార్యదర్శి సత్తిరెడ్డి

శామీర్‌పేట, అక్టోబర్ 19 : క్రీడాకారులు గెలుపుకోసం పరుగులు పెట్టకుండా ఉత్తమ ప్రతిభను కనబరిచి గెలుపునకు బాటలు వేసుకోవాలని అప్పుడే విజయం వరిస్తుందని జిల్లా విద్యాధికారి విజయకుమారి అన్నారు. శామీర్‌పేట మినీ స్టేడియంలో శనివారం 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఖోఖో టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరం అన్నారు. అనంతరం ఖోఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జార్ఖండ్‌లో జరిగిన సబ్ జూనియర్ కెటగిరిలో తెలంగాణ రాష్ట్ర జట్టు సిల్వర్ మెడల్‌ను సాధించగా ఆ జట్టుకు సారథిగా కొనసాగాయి .(తూంకుంట జడ్పీహెచ్ ఎస్)కు చెందిన సాయి, ఉదయ్‌కిరణ్‌లను ఘనంగా సన్మానించారు. కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, మేడ్చల్, శామీర్‌పేట, కీసర, మల్కాజిగిరి, ఘట్‌కేసర్, ఉప్పల్ జోన్ల నుంచి అండర్-14, 17 విభాగాల్లో బాలబాలికల 32 టీమ్స్ పాల్గొనడం జరిగిందని జోనల్ కార్యదర్శి గుర్రం సత్తిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో వసంతకుమారి, సీఐ శ్రీనాథ్, ఎస్ఐ హారిక, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి బాల కృష్టయ్య, జోనల్ కార్యదర్శులు సత్తిరెడ్డి, వెంకటనారాయణ, యాదయ్య, అరుణజ్యోతి, శ్రీరాములు, ప్రభాకర్, మురళికృష్ణ, పద్మావతి, మాజీ జిల్లా కార్యదర్శి వినోద్‌కుమార్, తిరుమలేశ్, విద్యార్థులు ఉన్నారు.

ఓవరాల్ ఛాంపియన్‌గా శామీర్‌పేట

శామీర్‌పేట మినీ స్టేడియంలో శనివారం నిర్వహించిన 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా స్థాయి అండర్-14, 17 ఖోఖో టోర్నమెంట్‌లో శామీర్‌పేట జోన్ ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచింది. అండర్-17 బాలుర విభాగంలో ప్రథమ స్థానంలో శామీర్‌పేట, ద్వితీయ స్థానంలో మేడ్చల్, బాలికల విభాగంలో ప్రథమ కుత్బుల్లాపూర్, ద్వితియ ఘట్‌కేసర్, అండర్-14 బాలుర విభాగంలో ప్రథమ శామీర్‌పేట, ద్వితీయ ఘట్‌కేసర్, బాలికల విభాగంలో ప్రథమ కుత్బుల్లాపూర్, ద్వితియ శామీర్‌పేట జోన్‌లు నిలిచినట్లు జోనల్ కార్యదర్శి సత్తిరెడ్డి వివరించారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

శామీర్‌పేట, అక్టోబర్ 19 : వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని న్యాయవాది యాంజాల రవీందర్‌రెడ్డి అన్నారు. మూడుచింతలపల్లి మండలం ఉద్దెమర్రి గ్రామంలో మెడిసిటి దవాఖాన ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి ఉచిత బస్సు సౌకర్యాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో వైద్య పరీక్షలతో పాటు మందులు పంపిణీ చేయగా 22 మందిని ఆపరేషన్ నిమిత్తం దవాఖానకు రీఫర్ చేశారు. ఉచిత బస్సు సర్వీస్ ప్రతి రోజు ఉదయం 10:30 గంటలకు ప్రారంభమై ఆద్రాస్‌పల్లి, పొన్నాల్, బొమ్మరాధిపేట, బాబాగూడ, శామీర్‌పేట, అలియాబాద్ చౌరస్తా మీదుగా మెడిసిటికి రవాణా సదుపాయం కల్పిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సంతోష్, శహన్‌షా, అజయ్‌వర్మ, దీప్తి, మార్కెటింగ్ ఇన్‌చార్జి కుమారస్వామి, సత్యనారాయణ, బాలకృష్ణ, సాయిలు పాల్గొన్నారు.

ఉద్దెమర్రిలో మెడిసిటి దవాఖాన ఉచిత బస్సు సర్వీస్‌ను ప్రారంభిస్తున్న రవీందర్‌రెడ్డి

నిరుపేదలకు వరం సీఎం సహాయనిధి

గుండ్లపోచంపల్లిలో లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న చైర్‌పర్సన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి

చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా, అక్టోబర్ 19: నిరుపేదలకు సీఎం సహాయనిధి వరం అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం ఏఎస్‌రావునగర్ డివిజన్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ కింద 55 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.20లక్షల 72వేల ఐదువందల ఆర్థిక సహాయం చెక్కులను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్రుద్దీన్, సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి, సాయిజెన్‌శేఖర్, రహీం, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ రూరల్: గుండ్లపోచంపల్లి మున్సిపల్ కార్యాలయంలో శనివారం లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి పంపిణీ చేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ పథకం ద్వారా మున్సిపాలిటీకి చెందిన వినయ్‌రెడ్డికి రూ. 29 వేలు, శకుంతలకు రూ. 27 వేలు, మనిమాలకు రూ 19,500 లు, వాసుకు రూ. 15 వేలు, రూపేష్ నాథ్‌కు రూ 24 వేలు, రమేశ్‌గౌడ్‌కు రూ. 30 వేలు, రాజుకు రూ. 16,500 మంజూరయ్యాయి. వీరికి కార్యాలయంలో ఆ నిధుల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు జైపాల్‌రెడ్డి, హేమంత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు జనార్దన్‌రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కనబడుట లేదు

ఈ ఫొటోలో ఉన్న వ్యక్తి పేరు
సునీల్ శర్మ (టన్ను) వయస్సు: 35 సంవత్సరాలు
అనే వ్యక్తి రాజస్థాన్ గంగాపూర్ సిటీ నుండి సైనిక్‌పురి 'X'రోడ్, సికింద్రాబాద్‌లో పని కోసం వచ్చి గత 5 నెలల నుండి కనబడుట లేదు. దయచేసి ఇతను ఎవరికైనా కనబడినచో ఈ క్రింది ఫోన్ నంబరుకు తెలియజేయగలరు. వ్యక్తి ఆచూకీ తెలిపిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును.
ఫోన్: 9511509764, 9799461882
పోలీస్ స్టేషన్ నం. 9394776048

సర్వీసు రోడ్డును ఏర్పాటు చేయాలి

మేడ్చల్, అక్టోబరు 19 : మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని అత్వెల్లిలో ఉన్న సెయింట్ క్లారెట్ స్కూల్ నుంచి ఐటీఐ వరకు సర్వీసు రోడ్డును ఏర్పాటు చేయాలని అత్వెల్లివాసులు శనివారం మున్సిపాలిటీ కమిషనర్‌తో పాటు కలెక్టరేట్‌తో వినతి పత్రం సమర్పించారు. జాతీయ 44 పక్కన ఉన్న సెయింట్ క్లారెట్ స్కూల్‌కు ప్రతి రోజు బాలాజీనగర్, రాఘవేంద్రనగర్, కేఎల్ఆర్ కాలనీ తదితర ప్రాంతాల నుంచి దాదాపు 300 మంది విద్యార్థులు రాంగ్‌రూట్లో పాఠశాలకు వస్తున్నారన్నారు. ఇది ప్రమాదానికి దారితీసే అవకాశం ఉందన్నారు. లోటస్ ఎన్‌క్లేవ్‌లో నివసించే ప్రజలకు కూడా ఇబ్బందిగా మారిందని తెలిపారు. ప్రస్తుతం జాతీయ రహదారి విస్తరణ పనులు జరుగుతున్న కారణంగా మరింత ప్రమాదకరంగా మారిందన్నారు. సర్వీసు రోడ్డు నిర్మాణానికి అనువుగా ఉన్న స్థలంలో అక్రమంగా వెలిసిన దుకాణాన్ని తొలగించి, సర్వీసు రోడ్డు నిర్మించాలని వారు కోరారు.

కమిషనర్ నాగిరెడ్డికి వినతి పత్రం సమర్పిస్తున్న అత్వెల్లి వాసులు

ఎస్టీపీల పరిశీలనకు పీర్జాదిగూడ నేతలు

మూసీ పునరజ్జీవ ప్రక్రియలో భాగంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే నిర్మించిన నాగోల్ మురుగు నీటి శుద్ధీకరణ ప్లాంట్‌ను శనివారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ బృందంతో కలిసి సందర్శించారు. ఈ కార్యక్రమానికి పీర్జాదిగూడ కార్పొరేషన్ పార్టీ సీనియర్ నాయకులు జక్క వెంకట్‌రెడ్డి, కార్పొరేటర్లు హరిశంకర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, పార్టీ ప్రతినిధులు వెళ్లారు. – పీర్జాదిగూడ

అభివృద్ధి పనులపై అధికారులతో చర్చిస్తున్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసేందుకు కృషి

ఉప్పల్, అక్టోబర్ 19: చర్లపల్లి డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని రెడ్డి కాలనీలో కాప్రా సర్కిల్ ఇంజినీరింగ్ డీఈ బాలకృష్ణ, ఏఈ కిర్తీలతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్‌లో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను పరిష్కరించడంతో పాటు గుంతలమయమైన రోడ్ల నిర్మాణ పనులు చేపట్టాలని అధికారులకు ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సైట్ ఇంజినీర్ ప్రశాంత్, వర్క్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌లతో పాటు సర్కిల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరా నిలిపివేత

మేడ్చల్, అక్టోబరు 19: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ బాసరేగడి, జ్ఞానాపూర్ ప్రాంతాలకు ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం విధించనున్నట్టు రూరల్ ఏఈ పవన్‌చందు ఒక ప్రకటనలో తెలిపారు. 33కేవీ గౌడవెల్లి సబ్‌స్టేషన్ పరిధిలో నిర్వహణ పనుల దృష్ట్యా 11కేవీ ఐడీఏ బాసరేగడి ఫీడర్ పరిధిలో ఉన్న గ్రామాలకు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు సరఫరాలో అంతరాయం విధిస్తున్నామని తెలిపారు.

రోడ్డు భద్రతపై అవగాహన

హాజరైన అధికారులు, డ్రైవర్లు

అవగాహన కల్పిస్తున్న రోడ్డు సేఫ్టీ నిపుణుడు ధీరేంద్ర సామినేని

మేడ్చల్ కలెక్టరేట్, అక్టోబరు 19 : రోడ్డు భద్రతపై రోడ్డు సేఫ్టీ నిపుణుడు ధీరేంద్ర సామినేమి ఉద్యోగులు, అధికారుల డ్రైవర్లకు శనివారం అవగాహన కల్పించారు. కలెక్టరేట్‌లోని ప్రజావాణి హాల్‌లో రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో ఆయన రోడ్డు భద్రత, ప్రమాదాలకు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలు, జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో రఘునందన్ గౌడ్, ట్రాఫిక్ ఏసీపీ వెంకట్‌రెడ్డి, ఏవో రామ్మోహన్, స్పోర్ట్ అధికారి గోపాల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే పెన్షనర్స్ సమావేశం

నేరేడ్‌మెట్, అక్టోబర్ 19: రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మల్కాజిగిరి అధ్యక్ష కార్యదర్శుల గురునాథ్, కె. నారాయణ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రన్నింగ్ స్టాఫ్ పెన్షన్ రైల్వే మార్గదర్శకాల ప్రకారం నిర్ణయించలేదన్నారు. వితంతువులకు, అవివాహితులకు ద్వితీయ కటుంబ పెన్షన్ మంజూరు చేయడంలో జాప్యం జరుగుతుందన్నారు. బ్యాంకు ద్వారా మారుమూల ప్రాంతాల్లో పాస్‌బుక్ ముద్రణ లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, సమస్యలను ఉన్నతాధికారులు గుర్తించి వెంటనే సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. మృతిచెందిన రైల్వే పెన్షనర్స్ రంగారెడ్డి, కృష్ణారావులకు ఐదు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం రిటైర్డ్ ఎవిఎస్ జగన్నధరావును రైల్వే పెన్షనర్స్ గౌరవంగా సన్మానించారు.

రిటైర్డ్ ఏవీఎస్ జగన్నధరావును సన్మానిస్తున్న అధ్యక్ష కార్యదర్శులు గురునాథ్, కె. నారాయణ

పథకాలు పేదలకు అందించడమే
ఇందిరమ్మ కమిటీల లక్ష్యం



సమావేశంలో పాల్గొన్న నియోజకవర్గం ఇన్‌చార్జి పరమేశ్వర్‌రెడ్డి, కార్పొరేటర్ శ్రీదేవి

ఉప్పల్, అక్టోబర్ 19: పేదల ఇంటికి సంక్షేమ పథకాలు అందించడమే ఇందిరమ్మ కమిటీల లక్ష్యమని ఉప్పల్ నియోజకవర్గం ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని కృష్ణ కన్వెన్షన్‌లో స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, మాజీ కార్పొరేటర్ ధన్‌పాల్‌రెడ్డిలతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటీలను పారదర్శకంగా అందరి సమక్షంలో నిర్వహిస్తామని, నాయకులు, కార్యకర్తల భాగస్వామ్యంతో సంక్షేమ పథకాలను అందరికీ చేరేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్పొరేటర్ బొంతు శ్రీదేవి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడ్డ వారికి సముచిత స్థానం కల్పించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సీతారామిరెడ్డి, వెంకట్ రెడ్డి, ప్రభుగౌడ్, ఆనంద్‌రాజుగౌడ్, ప్రభాకర్‌రెడ్డి, వంశీరాజు, గోపాల్‌యాదవ్, లక్ష్మి య్యలతో పాటు పెద్ద సంఖ్యలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి మార్కెట్ కమిటీ చైర్మన్‌కు సన్మానం

కాప్రా: మల్కాజిగిరి అగ్రికల్చర్ మార్కెట్‌కమిటీ వైస్‌చైర్మన్‌గా నియమితులైన కాప్రా డివిజన్ బంజారాకాలనీకి చెందిన విఠల్ నాయక్‌ను కాప్రాసర్కిల్‌కు చెందిన పలు కాలనీలకు చెందిన ప్రతినిధులు శనివారం శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో మారుతీకాలనీ అధ్యక్షుడు శ్రీనివాస్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు హీరాలాల్‌నాయక్, హన్మంతు నాయక్, జమ్లనాయక్, కిషన్ నాయక్, రమణ, రాకేశ్‌రెడ్డి, పవన్ నాయక్, కుషాయిగూడ ఎస్‌టీకాలనీ శేఖర్‌నాయక్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు

జైలు అదాలత్‌లో 37 కేసులు పరిష్కారం

ఉప్పల్, అక్టోబర్ 19: చర్లపల్లి కేంద్ర కారాగారంలో శనివారం జైలు అదాలత్ నిర్వహించి..37 కేసులను పరిష్కరించారు. రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ 1వ అదనపు మెట్రోపాలిటన్ జడ్జి సీహెచ్ నర్మదా పర్యవేక్షణలో నిర్వహించిన జైలు అదాలత్‌లో 22మంది ఖైదీలకు సంబంధించి రంగారెడ్డి జిల్లా కోర్టులో ఉన్న 37 కేసులను పరిష్కరించి ఖైదీలకు విముక్తి కల్పించారు. అనంతరం ఖైదీలకు జైలు అధికారులు కల్పిస్తున్న సౌకర్యాల వివరాలను జైలు పర్యవేక్షణాధికారి రామచంద్రంను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కారాగారం డిప్యూటీ సూపరింటెండెంట్లు, జైలర్లు, జైలు సిబ్బంది, ఖైదీలు, తదితరులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్‌లో వీడియో చూడొద్దన్నందుకు..

మల్కాజిగిరి, అక్టోబర్ 19: సెల్‌ఫోన్‌లో వీడియోలు చూడొద్దని తల్లి మందలించడంతో మనస్తాపం చెందిన కూతురు ఆత్మహత్య చేసుకున్నది. ఈ ఘటన మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. మిర్జాలగూడకు చెందిన జ్యోతిక(18) ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్నది. శుక్రవారం ఉదయం జ్యోతిక సెల్‌ఫోన్‌లో వీడియో చూస్తుంది. అస్తమానం వీడియోలు చూస్తూ సమయం వృథా చేస్తున్నావని, చదువుకోవాలని తల్లితోపాటు సోదరుడు జ్యోతికను మందలించారు. దీంతో జ్యోతిక.. క్షణికావేశంతో సాయంత్రం ఇంట్లో చీరతో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నది. కుటుంబ సభ్యుల సమాచారం మేరకు పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ముత్యాలమ్మ ఆలయ నిందితున్ని శిక్షించాలి

కొర్రెములలో ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

ఘట్‌కేసర్,అక్టోబర్19: సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయ ఘటన నిందితులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని మాజీ ఎంపీపీ, బీజేపీ నాయకుడు ఏనుగు సుదర్శన్ రెడ్డి డిమాండ్ చేశారు. పోచారం మున్సిపాలిటీ కొర్రెముల గ్రామంలో కార్యకర్తలు శనివారం నిర్వహించిన శాంతియుత ర్యాలీలో సుదర్శన్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. రేంవత్ రెడ్డి హయాంలో హిందూ ఆలయాలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

PASHA COLLEGE OF EDUCATION
Neredmet, Malkajgiri, Sec-bad
Affiliated to Osmania University
B.Ed MANAGEMENT / SPOT SEATS
Available at Reasonable Fee
9248089207, 8121617884